నేడు విద్యుత్ సరఫరా బంద్

ఉప్పల్, జూన్ 12: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. 11 కేవీ శాంతినగర్ ఫీడర్ పరిధిలోని విజయపురికాలనీ, ర్యాంకర్స్ స్కూల్ లేన్, బాలాజీ వెల్ఫేర్ అసోసియేషన్ రోడ్డునెం3, శ్రీకృష్ణధీయోటర్‌బ్యాక్‌సైడ్, బాలాజీ నర్సింగ్‌హోం, ద్వారకమయిఅపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ ఉండదన్నారు. అదే విధంగా 11 కేవీ వెజిటెబుల్ మార్కెట్ ఫీడర్ పరిధిలోని వెజిటేబుల్ మార్కెట్, ప్రధాన రహదారి, గాంధీనగర్ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఏఈ నిఖిల్ తెలిపారు. వీటితోపాటుగా 11 కేవీ బొడుప్పల్ ఫీడర్ పరిధిలోని ఉప్పల్ ప్రధాన రహదారి, కుమ్మరిబస్తీ, శ్రీరామకాలనీ, టీఎక్స్ హాస్పిటల్ ఏరియ, భరత్‌నగర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2 నుంచి 2.20 వరకు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

వరదముంపు రాకుండా చర్యలు తీసుకోవాలి

అల్వాల్ సర్కిల్ ఇన్‌చార్జి డీసీ మల్లారెడ్డికి సమస్యలు విన్నవిస్తున్న కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్

మల్కాజిగిరి, జూన్ 12: వర్షాకాలంలో వరదముంపు రాకుండా చర్యలు తీసుకోవాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఇన్‌చార్జి డీసీ మల్లారెడ్డితో వరదముంపు సమస్యలపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మటన్, చికెన్ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

అల్వాల్‌లో చికెన్ షాపు వద్ద ప్లాస్టిక్‌ని వాడవద్దని బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న వెటర్నరీ డాక్టర్ నాగార్జున

మల్కాజిగిరి, జూన్ 12: చికెన్, మటన్ షాపుల యజమానులు ప్లాస్టిక్ కవర్లలో చికెన్, మటన్ కస్టమర్లకు ఇవ్వవద్దని వెటర్నరీ డాక్టర్ నాగార్జున సూచించారు. బుధవారం అల్వాల్‌లోని చికెన్ షాపు వద్ద ప్లాస్టిక్ వాడవద్దని బ్యానర్‌ను వెటర్నరీ డాక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ కస్టమర్లు టిఫిన్ బాక్స్‌లు తీసుకునిరావాలని అవగాహన కల్పించాలని చికెన్, మటన్ షాపుల యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండల్ పాల్గొన్నారు.

జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరికి ఉపాధి పని

కీసర, జూన్ 12: జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి కూలీ కల్పిస్తామని ఎంపీడీవో గ్యామా అన్నారు. మండల పరిధి యాద్గార్‌పల్లిలోని బ్రహ్మణికుంటలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరేడ్‌మెట్, జూన్ 12: మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వాణినగర్‌లో కొనసాగుతున్న నాలా నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి నిర్ణీత సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, ఏఈ దివ్యజ్యోతి పాల్గొన్నారు.

నాలాల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలి

మల్లాపూర్, జూన్ 12: నాలాల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో మల్లాపూర్ డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం ఈఈ హరిలాల్, డీఈఈ రూపు, ఏఈ స్రవంతితో కార్పొరేటర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా మాన్‌సూన్ రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, నాలాల్లో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. డివిజన్‌లో రూ.మూడు కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని వెంటనే పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

'మిషన్ భగీరథ'పై ఇంటింటికీ సర్వే

కీసర, జూన్ 12: మిషన్ భగీరథ పథకం కింద నల్లాల వినియోగం ఏ విధంగా జరగుతుందని గ్రామల్లో ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నామని ఎంపీడీవో గ్యామా తెలిపారు. పలు గ్రామాల్లో మిషన్ భగీరథ కింద క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ఆయన బుధవారం పరిశీలించారు.

నాలాల్లో పూడికతీతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఘట్‌కేసర్,జూన్12: నాలల్లో పూడితీతపై దృష్టి పెట్టాలని పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో బుధవారం నాలాలో పూడకతీత పనులను ఆయన పరిశీలించారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

చర్లపల్లి, జూన్ 12: చర్లపల్లి డివిజన్ పరిధిలో వర్షం నీటితో డ్రైనేజీలు పొంగి పొర్లకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని శివసాయినగర్ డీమార్ట్, పెద్ద చర్లపల్లి, చిన్న చర్లపల్లి తదితర ప్రాంతాల్లో బుధవారం ఇంజినీరింగ్ ఏఈ కీర్తితో కలిసి శిథిలావస్థకు చేరుకున్న మ్యాన్‌హోల్స్, డ్రైనేజీలో చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. అలాగే డివిజన్ పరిధిలోని ప్రధాన చౌరస్తా, అంతర్గత రహదారుల వెంట వవీధిదీపాల నిర్వహణను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటాన్నమన్నారు. కార్యక్రమంలోనాయకులు బాల్‌రెడ్డి, రాజుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నాం..

రామంతాపూర్,జూన్ 12: హబ్సిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్‌చేతన హరీశ్ తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలోని కామాక్షిపురంలో రూ.34లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయికిరణ్,స్థానికులు ఉన్నారు.

తోటి మిత్రుడి కుటుంబానికి అండగా..

శామీర్‌పేట, జూన్ 12: తమ మిత్రుడిని కోల్పోవడంతో అతడి కుటుంబానికి బాసటగా నిలిచి ఆర్థిక సాయంతో అండగా నిలిచారు తోటి స్నేహితులు. యాడారం గ్రామానికి చెందిన సత్యనారాయణ శామీర్‌పేట జడ్పీహెచ్ఎస్‌లో 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేశారు. అనారోగ్యంతో సత్యనారాయణ గత నెల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు ఆర్థిక సాయంగా తన మిత్రుడి కుటుంబానికి రూ.50 వేలు సాయంగా అందజేసి అండగా నిలిచారు.

సర్కారు భూముల రక్షణే లక్ష్యం

జవహర్‌నగర్, జూన్ 12: సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుధవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు.

కాప్రా: తిరుమలానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

యాప్రాల్ జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామ పాఠశాలలో విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న కలెక్టర్ గౌతమ్

వడివడిగా..బడికి..

- పాఠశాలలు పునఃప్రారంభం
- ఉత్సాహంగా స్కూల్‌కు వెళ్లిన విద్యార్థులు
- 'సర్కారు'లో కానరాని అల్పాహారం
- విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు పంపిణీ
- క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి
- పలు చోట్ల పాల్గొన్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి
- పాఠశాలలో సౌకర్యాల కల్పనకు రూ.12కోట్లు మంజూరు
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ గౌతమ్ సూచన

అల్వాల్ జడ్పీ స్కూల్‌లో ప్రార్థన సమావేశంలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న హెచ్ఎం సంధ్యరాణి

మల్కాజిగిరి జడ్పీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులు

భోగారంలోని ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్

పోచారం మున్సిపాలిటీ లక్ష్మీనర్సింహకాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కొత్త బట్టలను అందజేస్తున్న చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు

కాప్రా, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలనగర్‌లో బుధవారం పాఠశాలలు ప్రారంభం కావడంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. మల్లాపూర్ జడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

- **నేరేడ్‌మెట్:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.అనంతరం పాఠశాలలో రెండు తరగతి గదులు, మురుగుదొడ్ల సౌకర్యం, ఐరన్ గ్రిల్స్ మొదటి అంతస్తుకు సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపాల్ మనోహర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.
- **మేడ్చల్‌రూరల్:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవాం పాఠశాలల ప్రారంభం కావడంతో మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామ పాఠశాలకు కలెక్టర్ విచ్చేసి జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 12 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనభర్చిన లక్ష్మీప్రసన్నకు కలెక్టర్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయకుమారి, డీఆర్‌డీవో సాంబశివరావు, ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, ప్రత్యేక అధికారి మేరీ రేఖ, ఎంపీడీవో వసంత లక్ష్మి, తహసీల్దార్ శైలజ, ఎంఈవో వసంత, పీఏసీఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే డబిల్‌పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో డీఈవో విజయకుమారి, ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వసంత, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- **మల్కాజిగిరి:** మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లలో 36ప్రాథమిక, 5ప్రాథమికోన్నత, 11ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మల్కాజిగిరి 96, అల్వాల్ 84మంది టీచర్లు ఉన్నారు. దాదాపు 9,095 విద్యార్థులు చదువుకుంటున్నారు. మొదటి రోజు విద్యార్థులు బుక్స్ అందజేశారు.ఉదయం అల్పాహారం అందజేయలేదు. విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని మధ్యాహ్నం భోజనం అందజేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి జడ్పీహెచ్ఎన్ హెచ్ఎం వీరేశం, అల్వాల్ జడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం సంధ్యరాణి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.
- **జవహర్‌నగర్:**జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్‌ను కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ పంపిణీ చేశారు.
- **ఘట్‌కేసర్:**పోచారం,ఘట్‌కేసర్,మున్సిపాలిటీలు,ఆయా గ్రామాల్లో మొదటి రోజు పాఠశాలలు తెరుచుకున్నాయి. ఘట్‌కేసర్‌లోని బాలుర,బాలికల జడ్పీ పాఠశాలలో,పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని జడ్పీ పాఠశాల,లక్ష్మినర్సింహకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చైర్మన్ కొండల్‌రెడ్డి,వైస్ చైర్మన్,ఇతర కౌన్సిలర్లు,ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు.. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, హెచ్ఎంలు పాపిరెడ్డి,కవిత, శంకర్ నాయక్,నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.
- **కీసర:**కీసర మండలం భోగారంలోని ప్రభుత్వ పాఠశాలో భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.
- **మేడ్చల్:** మేడ్చల్ మున్సిపాలిటీలోని అత్వెల్లి గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిరల్ జాకట దేవరాజ్ పాఠ్య పుస్తకాలు అందజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు సరితామల్లేశ్‌గౌడ్, శ్రావణ్‌కుమార్ గుప్తా, రాంరెడ్డి, ఉపాధ్యాయులు, మున్సిపాలిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- **శామీర్‌పేట:** మూడుచింతలపల్లి మండలం, శామీర్‌పేట మండలం, తూంకుంట మునిస్పాలిటీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోవిద్యార్థులకు యూనిఫారాలు, పాఠ్య పుస్తకాలు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సంజీవ, ఉపాధ్యాయులు రవీంద్రచారి, పవిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.
- **మేడ్చల్ కలెక్టరేట్:** నాగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ డ్రెస్‌లను మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ ప్రమీల, వెంకటేశం, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
- **పీర్జాదిగూడ:** పీర్జాదిగూడలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.
- **ఉప్పల్:**చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, పలువురు నేతలు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో సౌకర్యాలు కల్పించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. బుధవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయంలో వసతులు కల్పించాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు తరగతి గదులు, టాయిలెట్లు, తాగునీరు, మధ్యాహ్నం భోజనం అందజేయాలన్నారు. సఫిల్‌గూడ ట్యాంక్ బండ్ వద్ద టాయిటెట్స్, ఓపెన్ జిమ్‌కు మరమ్మతు చేయాలని,పార్కునుఅభివృద్ధిచేయాలని మంత్రిని కోరారు.

డబిల్‌పూర్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి

నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి



మేడ్చల్‌లో పుస్తకాలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ జాకట దేవరాజ్

పొన్నాల్ ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ మౌనిక శివవీరప్రసాద్

తాగునీటి సమస్య రాకుండా చూడాలి:ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్, జూన్ 12: మల్కాజిగిరి నియోజకవర్గంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో తాగునీరు, డ్రైనేజీల సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బహుళ అంతస్తులకు డ్రైనేజీ,తాగునీరు, మౌలిక వసతులు లేకుండా అనుమతులు ఏ విధంగా ఇస్తారని జలమండలి మేనేజర్‌ను ప్రశ్నించారు. ముఖ్యంగా కౌకూర్ రాజీవ్‌గృహకల్ప వాసలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు భాస్కర్, సాంబయ్య, అశ్రిత, మేనేజర్లు మల్లికార్జున్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితాఅనిల్ కిషోర్, సునీతా రాముయాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మ్యాన్‌హోల్స్ తెరవకుండా చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 12: వర్షకాలం నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని మ్యాన్‌హోల్స్‌ను తెరవకుండా చర్యలు తీసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వార్డు ఆఫీసర్లు, జవాన్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాల కారణంగా ఎక్కడ మురుగు నీరు బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి ఖాళీ చేయించాలని అధికారులకు చైర్మన్ సూచించారు. అధికారులు, సిబ్బంది, ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామభద్ర వేద పాఠశాలలో ప్రవేశాలు

శామీర్‌పేట, జూన్ 12: తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామభద్ర క్షేత్రంలోని శ్రీరామభద్ర వేద సంస్కృత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కృష్ణ యుజుర్వేదంతో పాటు సంస్కృత ఉన్నత విద్య అధ్యయనానికి ప్రవేశాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఉపనయనం జరిగి, 12 ఏళ్లలోపల ఉండి, లౌకిక విద్యను అభ్యసిస్తూ పాఠశాలకు వెళ్తున్న వారికి ప్రతి రోజు సాయంత్రం కృష్ణ యజుర్వేదంతో పాటు సంస్కృత విద్యను బోధిస్తామన్నారు. ఆసక్తి గల వారు శ్రీరామభద్ర క్షేత్ర నెంబరు 9985559791నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రికార్డు రూమ్ ప్రారంభం

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 12: కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రికార్డు రూమ్‌ను బుధవారం కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డు రూమ్‌లో రెవెన్యూ సెక్షన్‌లకు సంబంధించిన ఫైల్స్ అన్ని భద్రపరచడం జరుగుతుందని, ఏ బీ సీ డీ ఇ ఎఫ్ జీ, లా ఆఫీస్, ఎస్ డీ సీ ఎల్ ఏ, యు ఎల్ సీ అన్ని విభాగాలకు సంబంధించిన ఫైల్స్ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రికార్డు రూమ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

15న మెగా రక్తదాన శిబిరం

శామీర్‌పేట, జూన్ 12 : మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ప్రగతి యువజన సంఘం అధ్యక్షుడు చీరాల శ్రీధర్‌ముదిరాజ్, ఉపాధ్యక్షుడు షేక్ ఇబ్రహీం కోరారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ చక్రీ జయంతి సందర్భంగా శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. యువకులు, ప్రజలు రక్తదానం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that originally my client Name NETHAVATH MAHESH, S/o. NETHAVATH RAMULU, R/o. Plot No. 28, Hari Hara Town Ship, Beside Shivalayam Temple, Athvelly Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, but unfortunately his Name wrongly mentioned as NETHAVATH MAHENDER instead of NETHAVATH MAHESH and wrongly mentioned his Date of Birth as 15-12-1990 instead of 10-04-1992 and also my client's Father Name wrongly mentioned as NETHAVATH HUMLA instead of NETHAVATH RAMULU in School i.e., M.P.P.S. Lingapur Thanda, Medchal-Malkajgiri District